# అనురాగ మాధవీయం!!! - by సునీల్ దొడ్డపనేని

Back Home
ఈ పేజీని పంపండి

మాధవీలతా కుసుమ సుధా పీఠికా
మరు మల్లికా ఉదధి తరంగ హాసితా |
నిశి తారకా సౌధామిని సరి ఉత్తేజితా
కర దీపికా కవయ కవితా నాయికా||

నీ కోసం నా ప్రతీ క్షణం
నీ శ్వాసే నా విశ్వాసం నిజం!!
ఎలా చెప్పను నీకీ విషయం
నాకు తెలిసిన బాష శూన్యం!!!

ఓ ప్రాణమా ఇది నీకు తెలుసునా
నువ్వు వేరు కాదని నా మనసు నీవని!
తెలిసీ అలుసు చేయకు నా జీవమా
నువ్వు లేని నేను నిన్నగా మారిపోనా!!

కంటికి రెప్పగా నిను కాచుకోనా
కలలో కూడ నిను మర్చిపోనుగా !
నీ నీడైన చాలు నేను బ్రతుకుతానే బొమ్మ
దాగుడు మూతలాపి ఇకనైన దరిచేర్చుకోమా!!

తాపంతో దగ్గిరకి తీసుకున్నా
కోపంతో కసురుకున్నా!!
నిను కాదని నేను ఉండలేనుగా
నువ్వు లేని నాడు నేను లేనుగా!!

అన్ని నీపై ఉన్నానే కన్నా!
దూరాన్ని దరికి కూడ చేరనీయనమ్మ!
కష్టానికైన కష్టమని దూరమయేదాకా
పసికూనల నిను నా ఒడిలో దాచుకోనా!!!

---

మీ సూచనలు, అభిప్రాయాలు రచయిత సునీల్ దొడ్డపనేని కి తెలియచేయండి.
మీ అభిప్రాయాలు రచ్చబండ లో తెలియచేయండి